# యాబేషు పౌరులు

# కృతజ్ఞత ఉదహరించబడింది

## (31:11-13)

ఒక సిపాయి సమాధి వద్ద (నాష్‌విల్లే, టెన్నెస్సీలో) ఇల్లినాయిస్‌కు చెందిన ఒక కర్షకుడు మోకరించినట్టు కన్పించాడు. అది అతని కుమారుడా అని ప్రశ్నించగా, "లేదు. ఇతడు మా ఊరిలోనివాడు. అతని సమాధిని కనుగొనడానికి నేను యిక్కడికి వచ్చాను" అని బదులిచ్చాడు. "రాలేకపోయిన అతని తండ్రికి ప్రతినిధిగా నీవు వచ్చియుంటావేమో" అని అతనిని గమనించేవాడు అన్నాడు. "అవును" "ఇతని తండ్రి నేను యిక్కడికి వచ్చినందుకు ఆనందిస్తాడు; కాని నేను నా కొరకే వచ్చాను. నాకు ఏడుగురు పిల్లలున్నారు. అందరు చిన్నవారు, నా భార్య రోగిష్ఠి. నా పొలాన్ని చూచేవాడెవడూ లేడు. నాకు మారుగా యింకొకని కూలికి పెట్టుకోలేకున్నాను. నెలకు నా పదమూడు డాలర్లతో నేను నా కుంటుంబాన్ని పోషించలేను. నేను వెళ్లడం ఖాయంలా అయ్యింది, నా కుటుంబం బాధననుభవించవలసి వచ్చేదే. నేను సైన్య శిబిరానికి వెళ్లి నన్ను నేను హాజరుపరచుకొనక ముందు రోజున, నా పొరుగువాని కుమారుడు నాకు మారుగా సైన్యానికి వెళ్లతానని ముందుకు వచ్చాడు. తన మీద ఆధారపడినవారు ఎవరూ లేరని, నాకంటె తాను వెళ్లడమే మేలని ఆ యువకుడు చెప్పాడు. అతడు వెళ్లి చికమౌగాలో గాయపడ్డాడు. తరువాత అతడు నాష్‌విల్లే హాస్పత్రికి తరలించబడగా అక్కడతడు మరణించాడు. నేను అతని సమాధిని కనుగొన్నాను." తదుపరి ఆ కర్షకుడు, "నా కొరకు చనిపోయాడు" అనే విషయాన్ని ఆ సమాధి ముందున్న రాతిమీద వ్రాయించాడు.

దేవుని వెంబడించేవారికి కృతజ్ఞత అనేది సన్నిహితమైన గురుతైయుంది. కృతజ్ఞత గలవారై ఉండాలని క్రొత్త నిబంధనలో క్రైస్తవులు ఒక్కసారి కాదు పలుమారులు ఆజ్ఞాపింపబడ్డారు:

> … ఇందుకొరకే మీరొక్క శరీరముగా పిలువబడితిరి; మరియు కృతజ్ఞులై యుండుడి (కొలస్సీ. 3:15బి).
>
> ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము (1 థెస్స. 5:18).
>
> … మనుష్యులందరికొరకును … విజ్ఞాపనములును ప్రార్థనలును యాచనలును కృతజ్ఞతాస్తుతులును చేయవలెనని హెచ్చరించుచున్నాను (1 తిమోతి 2:1బి-2ఎ).

తేటైన ఈ ఆజ్ఞలతో సహా, విషాదరకంగా, కృతజ్ఞతగల హృదయాలు లోపిస్తున్నాయి!

కృతజ్ఞతగల స్వభావం ఎల్లప్పుడు శ్రద్ధగలవైయుంటాయి. "నీకు వందనాలు" అనే

తత్వం చూచేవారికందరికి ఆనందాన్ని తెస్తుంది. యాబేషుగిలాదు పౌరులు ఈ స్వభావానికి మాదిరిగా నిలిచారు. మరియు వారి కృతజ్ఞత మొదటి సమూయేలును ముగిస్తుంది.

యాబేషు అనేది యొర్దానుకు తూర్పు దిశగా ఉన్న ఒక చిన్న పురము. బెన్యామీను గోత్రానికి వ్యతిరేకంగా జరిగిన అంతరంగ యుద్ధంలో పాల్గొనని ఒకే ఇశ్రాయేలు పురమది (న్యాయాధి. 20:13). ఆ గోత్రం దాదాపుగా లయపరచబడిన తరువాత, యాబేషు పురంనుండి బెన్యామీను పురుషులకు భార్యలు వచ్చారు (న్యాయాధి. 21:8-15). ఈ విధంగా, దీర్ఘకాలపు సన్నిహిత సంబంధం వారిరువురి మధ్య ఉంది. సౌలు యొక్క పితరులలో కొందరు ఈ పుర నివాసులుగా ఉండి ఉంటారు.

అంతరంగ యుద్ధం జరిగి వర్గాంతర వివాహాలు జరిగి మూడు వందల సంవత్సరాలు గడిచిన పిమ్మట, బెన్యామీనుకు ముఖ్య పట్టణమైయున్న గిల్బోవకు ప్రతినిధుల సముదాయం ఒకటి వచ్చింది. అమ్మోనీయుడైన నాహాషునుండి ఈ ప్రతినిధుల బృందం సహాయం కోరారు. యాబేషు లొంగిపోయినట్టయితే, నాహాషు ప్రతివాని కుడి కన్ను పెరికివేస్తాడు. అది జరిగినప్పుడు పురుషులందరు యుద్ధానికి అనర్హులౌతారు. ఒక్కటి మాత్రమే కనిపించేలా డాలు ధరిస్తారు. ఆలాటి పరిస్థితిలో, కుడి కన్ను పెరికివేయబడినట్టయితే, పురుషులు యుద్ధమందు "గ్రుడ్డివారైయుంటారు." యాబేషు లొంగిపోవడానికి నిరాకరించినట్టయితే, అప్పుడు నాహాషు పట్టణానికి ముట్టడి వేసి ప్రతి ఒక్కనిని హతం చేస్తాడు.

సౌలు ఈ కథను విన్నప్పుడు, దేవునివల్ల ధైర్యం పొందినవాడై సైన్యాన్ని సమకూర్చాడు. విజయం వచ్చింది. ఇశ్రాయేలు రాజుగా సౌలు స్థితి దృఢపరచబడింది.

అయితే యాబేషు యొక్క కథ దీనితో ముగియలేదు. నలభై సంవత్సరాలు జరుగుతూ ఉండగా అతని యుద్ధ విజయాలు వృద్ధి చెందాయి. దానితో అతని అధికారం, అంతస్థు, గర్వం కూడా పెరిగాయి. తన గత వినయం లేక అణకువ పోయింది. ఇప్పుడు అతడు పట్టుదల కలిగి ప్రజలను బాధించు రాజుగా రూపొందాడు. గిల్బోవ పర్వతం మీద సౌలు అంతం వచ్చింది, ఫిలిష్తీయులు తమ విగ్రహములయందు అతిశయించడానికి సందర్భం ఏర్పడింది (31:6-10). సౌలు యొక్కయు అతని కుమారుల యొక్కయు మృత దేహాలు అపవిత్రపరచబడడానికి యాబేషీయులు ఒప్పుకొన లేదు. వారు బేత్షాను మీదికి వెళ్లి, ఆ దేహాలను తీసికొని తగినట్టుగా పాతిపెట్టారు (31:11-13). ఆశ్చర్యమైన ఈ కృతజ్ఞత ప్రదర్శన ఆ పట్టణాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దింది!

## కృతజ్ఞత యొక్క వైఖరి

యాబేష్గిలాదు పౌరుల యొక్క ఈ సాహస కృత్యంలోనుండి ఈ క్రింది గుణగణాలను గుర్తింపవచ్చు.

**కృతజ్ఞత స్మృతినుండి ఉద్భవిస్తుంది** (11:11). సౌలు యాబేష్గిలాదుకు సహాయపడి నలభై ఏండ్లు గతించిపోయాయి. అయితే అతని కార్యం దీర్ఘ కాలం స్మృతిలో నిలిచింది. నేడు అనేకులు దయగలిగి చేసిన కార్యాలను త్వరగా మరచిపోయి, కేవలం తప్పులను మాత్రమే గుర్తు చేసికొంటారు! మన క్షేమంకొరకు మేలైన కార్యాలను జరిగించినప్పుడు,

తిరిగి "వందనములు" అనే చిన్న పదాన్ని పలుకకుండ ఎన్నడు దాటిపోకూడదు. ఉత్తములైన సహోదరులు మనకు సహాయం చేసినప్పుడు, మన కృతజ్ఞతను మనం తెలియ జేయాలి:

> నా ప్రార్థనలయందు ఎడతెగక నిన్ను జ్ఞాపకము చేసికొనుచు ... నీయందున్న నిష్కపటమైన విశ్వాసమును జ్ఞాపకము చేసికొని, నా పితురాచారప్రకారము నిర్మలమైన మనస్సాక్షితో నేను సేవించుచున్న దేవునియెడల కృతజ్ఞుడనై యున్నాను. ఆ విశ్వాసము మొదట నీ అవ్వయైన లోయిలోను నీ తల్లియైన యునీకేలోను వసించెను, అది నీయందుసహా వసించుచున్నదని నేను రూఢిగా నమ్ముచున్నాను (2 తిమోతి 1:3, 5).

> మీకు దేవుని వాక్యము బోధించి, మీపైని నాయకులుగా ఉన్నవారిని జ్ఞాపకము చేసికొని, వారి ప్రవర్తన ఫలమును శ్రద్ధగా తలంచుకొనుచు, వారు విశ్వాసమును అనుసరించుడి (హెబ్రీ. 13:7).

దేవునిచే ఆశ్చర్యకరమైన యీవులు మనకు ప్రసాదింపబడినప్పుడు, మనము కృతజ్ఞతాస్తుతులు చెల్లింప బద్ధులమైయున్నాం:

> ఆయన నిబంధనను గైకొనుచు ఆయన కట్టడల ననుసరించి నడుచుకొను వారిమీద యెహోవాయందు భయభక్తులు గలవారిమీద ఆయన కృప యుగయుగములు నిలుచును ఆయన నీతి వారికి పిల్లపిల్ల తరమున నిలుచును (కీర్తన. 103:17, 18).

> ఆయన చేసిన ఆశ్చర్య కార్యములను జ్ఞాపకము చేసికొనుడి ఆయన చేసిన సూచక క్రియలను ఆయననోటి తీర్పులను జ్ఞాపకముచేసికొనుడి (కీర్తన. 105:5బి–6ఎ).

**కృతజ్ఞతలో మన పక్షంగా వ్యక్తిగతమైన ప్రయాస యిమిడియుంది (31:12).** యాబేష్గిలాదీయులు తమ ప్రాణాలను ముప్పులో పెట్టుకొని సౌలు యొక్క దేహాన్ని తిరిగి సంపాదించుకొనడానికి తమ శక్తిని ధారబోశారు. వారు త్యాగం చేయబూనారు. కృతజ్ఞత తరచుగా ప్రదర్శింపబడకుండడానికి ప్రథమ కారణం కృతజ్ఞత చూపడానికి సహోదరులు ప్రయాసపడరు! కృతజ్ఞత చూపించబడాలి!

**కృతజ్ఞత నిశ్చలంగా ఉండాలి గాని ఎన్నడు షరత్తులపై ఉండకూడదు (31:12).** సౌలు యొక్క బహిరంగ ప్రతిష్ఠత పాడైంది. జీవితాంతాన అతడు పిచ్చివాడైనట్టు తెలియవస్తుంది. పట్టుదల అతని ఆస్థానంలో నెలకొంది. రాజుగా ఉన్న తన వృత్తి యొక్క శిఖరాగ్రంనుండి అతడు పడిపోయాడు. సౌలు చనిపోయాడు, త్యజించ బడ్డాడు, అవయవాలు తుంచబడిన వాడయ్యాడు, అన్యుల హేళనకు గురి చేయబడ్డాడు, అయినా ఆ పట్టణం అతనికి కృతజ్ఞతను ప్రదర్శించింది! కృతజ్ఞతను ఒక మనిషి యొక్క అంతస్థుకు ఎన్నడు ముడివేయ కూడదు. చూపుకు కనబడే ఒక మనిషి లోపాలను మించి అభినందన చూపాలి. మరియొకనికి తాను "యిష్టపడని" కారణాన్ని బట్టి కృతజ్ఞత తెలుపకుండా ఉండడం ఎంతో దుఃఖకరమైన సంగతి.

**కృతజ్ఞత పరిపూర్ణమైనదైయుండాలి (31:12బి-13).** యాబేషీయులు తమకు

సాధ్యమైన దానినంతటిని జరిగించారు. కృతజ్ఞతను తెలియజేయడంలో మనం కూడా అంతే పరిపూర్ణంగా ఉండేలా నిశ్చయం చేసికొందాం. "గుర్తుగా" చేసే ప్రయాస సరిపోదు.

**కృతజ్ఞత మృదువైన ప్రేమను బయలుపరచుతోంది (31:13).** సౌలు యొక్క మరణానికి ఆ పట్టణ పౌరులు విలపించారు. వారు అతని యెడల నిజమైన మక్కువ కలిగియున్నారు అలాటి ఉద్వేగ సంబంధమైన బాంధవ్యం తేటపరచబడింది (ఫిలిప్పీ. 4:18తో పోల్చి చూడు). తమ హృదయాల్లో ఉన్న ప్రేమను బట్టి క్రైస్తవులు కృతజ్ఞత చూపను ఎదురు చూడబద్దారు (1 యోహాను 4:19-21).

**కృతజ్ఞత తనంతట తానే బయటపడునది (31:12).** ఏ ప్రత్యేకమైన పిలుపు యివ్వబడలేదు సరిగదా ఏ బహుమానం కూడా చూపబడ లేదు. కృతజ్ఞత యొక్క స్వచ్ఛమైన గుర్తింపు అది. కృతజ్ఞత చూపవలెనని ఒకడు బలవంత పెట్టబడడంలో - దానిలో ఉన్న స్వచ్ఛతేపోయింది. బలవంతపెట్టబడిన కృతజ్ఞతలో, ప్రేమ ఎన్నడూ ఉద్దేశాన్ని కలిగించింది కాదు మరియు దేవుడు ఎన్నడు ఆనందించడు!

వారి కృతజ్ఞత స్పష్టంగా, ఏకంగా ప్రేమచే ప్రేరేపింపబడింది, సేవ చేయడంలో అది స్పష్టంగా ప్రదర్శింపబడింది.

## ఒక ప్రాముఖ్యమైన పాఠం సూటిగా చెప్పబడింది

చారిత్రక వివరణనుండి కృతజ్ఞత యొక్క ఒక ముఖ్యమైన విషయం మనం చూసాం - అది వ్యక్తపరచబడనిది, నిశ్శబ్దంగా మిగిలిపోయినదైతే, అది పనికిమాలినదైయుంటుంది.

1860లో, ఒక తుఫాను రాత్రిలో మిచిగాన్ సరస్సునందు ప్రక్కన చక్రాలుండే స్టీమ్ బోట్ లంబర్ స్కూనర్ మీదుగా వచ్చి దూసుకొనిపోయింది. దానిలో ఉన్న 393 ప్రయాణికులలో, 279 మంది స్టీమ్ బోటు మునిగిపోవడంతో ముంచివేయబడ్డారు. విన్నెట్కా, ఇలినాయిస్‌కు ఒక మైలు దూరంలో యిది సంభవించింది. ఆ విపత్తులో బయటపడిన వీరుడు ఎడ్వర్డ్ స్పెన్సర్ - అతడు నార్త్ వెస్టన్ యూనివర్సిటీ విద్యార్థి. ఏమి సంభవించిందో గమనించిన స్పెన్సర్ లేక్ మిచిగాన్ యొక్క చల్లటి నీటిలో దుమికి, నీట మునుగుతున్న ప్రయాణికుల వద్దకు వచ్చాడు. వారిలో ఒకని వెలుపలికి ఒడ్డునకు మెల్లగా నడిపించాడు. మరియొకని కొరకు వెంటనే తిరిగి వెళ్లాడు. ఏక హస్తంతో ఎడ్వర్డ్ స్పెన్సర్ ఆ రాత్రి పదిహేడుమందిని అపాయంనుండి తప్పించాడు. అయితే తన వీరత్వానికి అతడు హెచ్చయిన ఖరీదు చెల్లించాడు. అలా వారిని తప్పించడంలో అతడు తీసికొన్న ప్రయాసవలన చిత్త భ్రమ ఏర్పడి, మిగిలిన తన జీవితకాలమంతా చక్రాల కుర్చీకి పరిమితి చేయబడ్డాడు. తన ఏనభైయవ జన్మ దినాన యింటర్‌వ్యూ చేసినప్పుడు, ఆ విపత్కరమైన దినాన్ని గూర్చి అతనికి తేటగా గుర్తున్నదేమి? అని అతని అడిగినప్పుడు, "ఆ పదిహేడుగురిలో ఏ ఒక్కడు నాకు కృతజ్ఞత తెలుపరాలేదు" అని అతడు బదులిచ్చాడు.

ఇతరులకు కృతజ్ఞత చెల్లించడంలో మనకున్న సహజమైన లోపాన్ని మనం అంగీకరించుదాం. మనం కృతజ్ఞత కలిగి తరచుగా మన అభినందనలు తెలుపగోరియు, అనేకమార్లు మౌనంగా ఉండిపోయి ఉంటాం, కలిగిన కృతజ్ఞత ఎన్నడు వ్యక్తపరచబడకయే

పోయి ఉండవచ్చు!

మంచిని గుర్తు చేసికొని, మన జీవితాలలోనికి మంచిని తెచ్చినవారికి కృతజ్ఞత కలిగి ఉండాలని తీర్మానించుకుందాం. అన్నిటికంటె ముందుగా దేవునికి కృతజ్ఞతలు చెల్లించుకునేలా ఆయన కార్యాలను జ్ఞాపకం చేసికొందాం.

> యెహోవా నాకు మహోపకారములు చేసియున్నాడు నేను ఆయనను కీర్తించెదను (కీర్తన. 13:5బి).

> యెహోవా నా ఆశ్రయము, నా కేడెము నా హృదయము ఆయనయందు నమ్మిక యుంచెను గనుక నాకు సహాయము కలిగెను కావున నా హృదయము ప్రహర్షించు చున్నది కీర్తనలతో నేను ఆయనను స్తుతించుచున్నాను (కీర్తన. 28:7).

మన కుటుంబ సభ్యులకు (అంటే, మన తల్లిదండ్రులకు, పిల్లలకు, ముత్తవ్వలకు), మరియు దేవుని కుటుంబ సభ్యులకు, సంఘానికి; మన సమాజంలోని సభ్యులకు – మనకు ఉపకారం చేసినవారందరికి కృతజ్ఞతలు తెలుపుదాం.

## ముగింపు

కృతజ్ఞత అనేది వ్యక్తపరచవలసిన నైతిక బాధ్యతయై ఉంది. కృతజ్ఞత తెలుపకపోవడం పాపం. యాబేషీయులచే నీవు కృతజ్ఞతను వృద్ధి చేసికొన్నప్పుడు, ఆనందంతో నిండిన ఆశ్చర్యమైన వ్యక్తివై ఉంటావు. నీ జీవితాన్ని అనుభవిస్తావు, నీకు ఎక్కువ మంది స్నేహితులుంటారు. ఇతరులు నీకు ఎంతగా చేస్తున్నారో గమనించడానికి ఆరంభించు. నిజమైన సేవ చేయడంలో ఉన్న సంతోషాన్ని నీవు కనుగొనగలుగుతావు!

ఎంతోమంది దగ్గరనుండి ఎంతో పొందుతూ, వారి మంచిని గుర్తించకపోవడం దుఃఖకరం. కృతజ్ఞతను వ్యక్తపరచడానికి దయచేసి గుర్తుంచుకో. నీవు ఈ వారంలో అలా జరిగించు! (1 థెస్స. 5:18).